



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం,
ఆగస్టు 16, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-



శ్రీ కృష్ణ జన్మాష్టమి

## శుభాకాంక్షలు



ప్రజలందరికీ శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలతోపాటు,
సంస్థాన్ నారాయణపురం గ్రామ మాజీ సర్పంచ్
బద్దుల కృష్ణయ్య యాదవ్ గారి జయంతి శుభాకాంక్షలు

## బి కే యాదవ్ ఫౌండేషన్

సంస్థాన్ నారాయణపురం

# గౌతమి ప్లే హై స్కూల్‌లో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

## స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన చిన్నారి లక్ష్మి తనిక్ష

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి : హయత్ నగర్ సి ఎస్ ఆర్ కాలనీ గౌతమి ప్లే హై స్కూల్ లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు, స్వాతంత్ర మహనీయుల చిత్రపటాలు వేసి, జాతీయ జెండాలను పాఠశాలలో అలంకరించి, భారతమాత వేషధారణలో జై హింద్, భారత్ మాతాకీ జై అంటూ ఆటపాటలతో పాఠశాల అధ్యాపకులు, చిన్నారులు 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నారు







## సెవెన్ హిల్స్‌కాలనీలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండాను ఆవిష్కరించిన కాలనీ అధ్యక్షులు కత్తుల రాంబాబు

ఎల్బీనగర్,15 ఆగస్టు : 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నాగోల్ డివిజన్ పరిధిలోని సెవెన్ హిల్స్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంక్షేమ సంఘం భవనంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకలలో సంక్షేమ సంఘం అధ్యక్షులు, గడ్డి న్నారం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కత్తుల రాంబాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం 106 డివిజన్ లోని వివిధ కాలనీలు మరియు ప్రాంతాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. గోపునగర్, నెహ్రూ నగర్, ఆర్.జి.కె కాలనీ, లింగంపల్లి, తారా నగర్, పాపిరెడ్డి కాలనీ, హెచ్.సి.యూ, గచ్చిబౌలిలి వంటి ప్రాంతాలలో జరిగిన ఈ వేడుకలకు గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్ ప్రధాన అతిథిగా పాల్గొని జాతీయ జెండా ఎగురవేసారు. తరువాత మసీద్బండ సర్కిల్ లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కూడా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి మారబోయిన రవి యాదవ్ ప్రధాన అతిథిగా పాల్గొని జాతీయ జెండా ఎగురవేసారు. ఈ సందర్భంగా మారబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ..స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన వీరులకు నివాళులు అర్పిస్తున్నాం అని తెలిపారు. భారత స్వాతంత్ర పోరాటం ఒక అలుపెరగని పోరాటం, ఎందరో అమర వీరుల ప్రాణ త్యాగాలకు ప్రతీక అని అన్నారు. ఎందరో యోధులు వారి ప్రాణాలు పణంగా పెట్టి స్వాతంత్రాన్ని సాధించారని గుర్తుచేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మన దేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పాలని అన్నారు. దేశ పురోగతికి దోహదపడే సామర్థ్యం, పర్యావరణ పరిరక్షణ, చట్టాన్ని గౌరవించడం, తోటి వారికి సహాయపడటం, దేశ ప్రజల కోసం మంచి పనులు చేస్తామని ప్రతిజ్ఞ చేద్దామన్నారు. మన దేశం మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరుకుంటూ.. బాధ్యతాయుతమైన పౌరులుగా ఉంటూ భారతదేశ అభివృద్ధికి కృషి చేయాలని ప్రజలందరికీ తెలియచేసారు. ఈ కార్యక్రమాలలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, యువజన కార్యకర్తలు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తార్నాకలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 15... స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కిట్టు, కిషోర్ యాదవ్, ఐటమ్ సంతోష్ రెడ్డి, రవి, అశోక్ తో పాటు పలువురు పాల్గొన్నారు.





## తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 15 : జగిత్యాల జిల్లా తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో పతాక ఆవిష్కరణ చేసిన జిల్లా అధ్యక్షులు గాలిపెల్లి ఆనంద్ కుమార్. ఇట్టి కార్యక్రమంలో రూరల్ మండలం తహసీల్దార్, అరుణ్ కుమార్, కొడిమ్యాల తహసీల్దార్ మండలోజు కిరణ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్యాల భూమయ్య, రాష్ట్ర సభ్యులు రాజేంద్రప్రసాద్, ఆర్గనైజేషన్ కార్యదర్శి రాజేందర్ రావు, అసోసియేట్ అధ్యక్షులు కట్ట విష్ణు, దూస రాజశేఖర్ ,ప్రాచార కార్యదర్శి పంగ రాజేశం, ట్రెజరర్ నరేందర్ , పి.వినయ్ సంఘ సభ్యులు గంగారాం, కట్ట గంగాధర్ ఫాల్గొన్నారు...



## కలిసి కట్టుగా పనిచేస్తేనే సమస్యల పరిష్కారం

### ప్రెస్ క్లబ్ జేపీసీ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధిఆగష్టు 15 : కలిసికట్టుగా పనిచేస్తేనే సమస్యల పరిష్కారం లభిస్తుందని, దానికి అనుగుణంగా పాత్రికేయులందరూ సమిష్టిగా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని రాయికల్ ప్రెస్ క్లబ్ జేపీసీ మండల అధ్యక్షులు వాసరి రవి అన్నారు. రాయికల్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ జేపీసీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాత్రికేయులంతా కలిసి సమిష్టిగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ జేపీసీ మండల అధ్యక్షుడు రవి మాట్లాడుతూ పాత్రికేయ రంగంలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరు సమాజ శ్రేయస్సుతో పాటు, వ్యక్తిగత కుటుంబ శ్రేయస్సు కోసం కృషి చేయాలని అన్నారు. అనంతరం జాతీయ జెండా ఆవిష్కరణ చేసి, స్వీట్ల పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ జేపీసీ ప్రధాన కార్యదర్శి కడకుంట జగదీశ్వర్, ఉపాధ్యక్షులు చింతకుంట సాయికుమార్, సంయుక్త కార్యదర్శి గంగాధరీ సురేష్, సీనియర్ పాత్రికేయులు సింగిడి శంకరయ్య, పటేల్ నరేందర్ రెడ్డి, బొంగొని శ్రీనివాస్, ఏనుగంటి రవి, ఎండి రసూల్, తిరుమల శంకర్, వాసం లింబాద్రి, సింగనీ శ్యాంసుందర్, కళ్లెం శ్రీనివాస్, ఇమ్మడి విజయ్, లింబాద్రిగౌడ్, కిరణ్, మల్లేష్, రాజు, గంగాధర్, ప్రవీణ్, రాజేష్, షాకీర్, రషీద్, జితేందర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## నందనవనంలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... ఆగస్టు 15 ... ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ నందనవనం కాలనీలో భారత 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు జువ్వగాని రాజు గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను పిసిసి కార్యదర్శి ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు అనంతరం ఎల్ బి నగర్ నియోజకవర్గం ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సాయి మల్లేష్ నాయీ, పర్వతాలు, శ్రీశైలం, పాండు, సాయి యాదవ్, మధు, కాంతమ్మ, మల్లేష్, భవాని, యాదమ్మ, సైదమ్మ, తదితరులు పాల్గొన్నారు.





## లార్డ్స్ స్కూల్‌లో భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

బాలాపూర్, వార్త మిర్రర్ : బడంగ్ పేట్ లోని లార్డ్స్ స్కూల్ లో భారత 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు... విద్యార్థులు భారత స్వాతంత్ర్య సంగ్రామ యోధుల ఆశయాలకు అనుగుణంగా , ప్రజాస్వామ్య విలువలను సూచిస్తూ నృత్య కార్యక్రమ ప్రదర్శన ద్వారా ప్రేక్షకులను అమితంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో లార్డ్స్ చైర్మన్ సిద్దాల బీరప్ప, మాట్లాడుతూ “ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారత దేశం అని, దాని సమగ్రతను కాపాడాలని, అపుడే దేశ గౌరవం పెరుగుతుంది అని అన్నారు. లార్డ్స్ వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ “ భారత దేశం ఈ 79 వసంతాలలో ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా, వ్యావసాయికంగా, విద్యారంగంలో దినదిన ప్రవర్ధమానమై ప్రపంచ పటంలో శోభాయమానంగా విరాజిల్లుతున్నాన్నారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్, ప్రిన్సిపాళ్లు రామిడి సంతోష్, బానూరు శ్రీనివాస్ రెడ్డి,ఇంచార్జి రేఖా సాగర్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సత్యం టెక్నో స్కూల్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




హైదరాబాద్, వార్త మిర్రర్ : పెద్ద అంబర్పేట్ లోని సత్యం టెక్నో స్కూల్లో ఈరోజు 79వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో పిల్లలు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించడం , పిల్లలు దేశభక్తి గీతాలు ఆలపించడం అలాగే పలు పోటీల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్యం టెక్నో స్కూల్ చైర్మన్ సత్యం మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యానికి క్రమశిక్షణ తోడైతే అద్భుతాలు సృష్టించవచ్చని ఉత్తమ పౌరులుగా, బాధ్యత గల పౌరులుగా ఈ దేశానికి సేవ చేయడం ద్వారా మన దేశానికి స్వాతంత్రం సాధించి పెట్టిన స్వాతంత్ర సమరయోధులకు ఘన నివాళులు అర్పించవచ్చన్నారు. ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అపార అవకాశాల్ని వుడిసి పట్టుకొని అద్భుతమైన విజయాలు సాధించడానికి చదువు ఒక్కటే మార్గమని క్రమశిక్షణ కలిగిన చదువు ద్వారా గొప్ప విద్యార్థులుగా మారి గొప్ప లక్ష్యాలను చేదించడం ద్వారా జీవితంలో తద్వారా కుటుంబాన్ని సమాజాన్ని దేశాన్ని ప్రపంచంలో అత్యంత స్థాయిలో నిలబెట్టవచ్చున్నారు కార్యక్రమంలో సత్యం టెక్నో స్కూల్స్ డైరెక్టర్ అరవింద్ బాబు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా 79 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 15.... సికింద్రాబాద్ అసెంబ్లీ తార్నాక డివిజన్‌లో శుక్రవారం ఆర్టీఏ సభ్యులు తెలంగాణ ప్రభుత్వం నేతికార్ సురేష్ లాల్ లాలాపేట ప్రధాన రోడ్డులో జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయులను ఈ సందర్భంగా ఆయన స్మరించుకున్నారు. నాయకులు సాయి, మల్లేష్ యాదవ్, కిట్టు ప్రవీణ్ లాల్, రాంలాల్, కిషోర్ యాదవ్, రవి తదితరులు పాల్గొన్నారు.





## వైదేహి నగర్ నార్త్ కాలనీలో జాతీయ జెండాను ఎగర వేసిన బిఆర్ఎస్ బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షుడు కటిక రెడ్డి అరవింద్‌రెడ్డి

ఎల్బీనగర్, 15 ఆగస్టు : స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర వేడుకలకు బి ఆర్ ఎస్ బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షుడు కటిక రెడ్డి అరవింద్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాలను ఆవిష్కరించారు. వైదేహి నగర్ నార్త్ ఎక్స్టెన్షన్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పోగుల రాంబాబు, ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర వేడుకలలో కటిక రెడ్డి అరవింద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అరవింద్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల పోరాటాల ఫలితమే వారు ఇచ్చిన ఫలాలే ఈ దేశ పురోగతికి నాంది అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులతోపాటు కాలనీ సంక్షేమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సభ్యుల సంక్షేమమే మా ధ్యేయం:కాప్రా ప్రెస్ క్లబ్

కాప్రా,వార్త మిర్రర్,ఆగస్టు15:ప్రెస్ క్లబ్ సభ్యుల సంక్షేమం కోసం తాము ఎల్లప్పుడూ పాటు పడతామని అధ్యక్ష కార్యదర్శులు పటేల్ నరసింహులు యాదవ్,దొమ్మాటి కిరణ్ కుమార్, కోశాధికారి యాటరాజులు అన్నారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని జెండా ఆవిష్కరణ అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు ప్రసంగించారు.కాప్రా ప్రెస్ క్లబ్ బాధ్యతలు చేపట్టిన అతి తక్కువ కాలంలోనే సభ్యుల సహకారంతో ఇప్పటికే 15 లక్షల రూపాయల వ్యక్తిగత భీమా పాలసీ,ప్రతినెల సభ్యుల ఈఎస్ఐ 450 రూపాయల చెల్లింపులు,ప్రెస్ క్లబ్ గుర్తింపు కార్డుల పంపిణీ చేయడం జరిగిందన్నారు.అంతే కాకుండా క్లబ్బు సభ్యుల కుటుంబాలకు సుమారు లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేశామన్నారు.ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.రానున్న పది రోజుల్లో క్లబ్బు సభ్యులకు సంబంధించి ద్విచక్ర వాహన ఇన్సూరెన్స్,రైన్ కోట్,హెల్మెట్ తోపాటు పొల్యూషన్ చెకప్ చేపించడం జరుగుతుందన్నారు. సభ్యుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని లూసిడ్ డయాగ్నస్టిక్స్ సంయుక్తంగా 32 రకాల రక్త పరీక్షలను ఈ నెలాఖరులోగా పూర్తి చేస్తామని సభ్యులకు భరోసా ఇచ్చారు.ప్రతి ఉగాదికి సభ్యులకు 2016 రూపాయల నగదు పురస్కారం అందజేస్తామన్నారు.క్లబ్ ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రతి కార్యక్రమానికి సహాయ సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి,క్లబ్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏంపల్లి పద్మా రెడ్డి,బెలిదే అశోక్, గుమ్మడి హరిప్రసాద్,ముత్యం ముఖేష్ గౌడ్, రామచంద్ర మూర్తి,గంగి కృష్ణ కీర్తి,శ్రీనివాస్, ఆంజనేయులు,నరసింహ,శ్రీనివాస్,నరేష్,రోజా రాణి తదితరులు పాల్గొన్నారు.



## హయత్ నగర్ శ్రీశ్రీనివాస కాలనీలో ఘనంగా 79 వ స్వాతంత్ర వేడుకలు

### జాతీయ జెండా ఆవిష్కరించిన కాలనీ ప్రెసిడెంట్ పైళ్ళ సుదర్శన్ రెడ్డి

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి

హయత్ నగర్ డిపో రోడ్డు శ్రీ శ్రీనివాస కాలనీ కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు, కాలనీ ప్రెసిడెంట్ పైళ్ళ సుదర్శన్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ భరతమాత స్వేచ్ఛ వాయువుల కోసం అలుపెరగని పోరాటం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలి అన్నారు, వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పునరంకితం ఆకాంక్షిస్తూ కాలనీ ప్రజలకు 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో పైళ్ల సుదర్శన్ రెడ్డి, మద్ది ప్రభాకర్ రెడ్డి,బి ధర్మారెడ్డి, పి క్రిష్ణయ్య, పొన్నాల వెంకటరెడ్డి, సప్పిడి శ్రీనివాసరెడ్డి, బి శ్రీనివాస్ పెంచలయ్య, వీరస్వామి, తుమ్మల నర్సిరెడ్డి, కె సురేందర్ రెడ్డి, బి లింగం యాదవ్ తదితర కాలనీ పెద్దలు పాల్గొన్నారు




## కాప్రా ప్రెస్ క్లబ్ వద్ద జెండాను ఆవిష్కరించిన ఏసిపి వెంకట్ రెడ్డి

కాప్రా,వార్త మిర్రర్,ఆగస్టు15:ప్రపంచంలోనే భారతదేశం అభివృద్ధి బాటలు పయనిస్తూ అన్ని రంగాల్లోనూ ఉనికిని చాటుకుంటూ ప్రత్యేక గుర్తింపును పొందుతుందని రాచకొండ కమిషనరేట్ కుషాయిగూడ ఏసిపి వెంకట్ రెడ్డి అన్నారు.నాటి త్యాగదనుల ఫలాలను నేడు మనం అనుభవిస్తున్నామని,వారి ఉన్నత ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. ముఖ్యంగా యువత సన్మార్గంలో పయనించి దేశ ప్రతిష్టను ఉన్నత శిఖరాలకు తీసుకుపోవాలని ఆయన సూచించారు.కుషాయిగూడ ఎస్ హెచ్ ఓ భాస్కర్ రెడ్డి,డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశానికి యువత వెన్నుముక అని దేశ ప్రతిష్టను కాపాడాల్సిన గురుతర బాధ్యత యువతపై ఉందన్నారు.కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పటేల్ నరసింహులు యాదవ్, దొమ్మాటి కిరణ్ కుమార్,కోశాధికారి యాటరాజు ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ సభ్యుల సంక్షేమం కోసం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ఆదర్శంగా ఉన్నాయని ప్రెస్ క్లబ్ సలహాదారులు ఎంపల్లి పద్మా రెడ్డి,గుమ్మడి హరిప్రసాద్,ముత్యం ముఖేష్ గౌడ్ కొనియాడారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు కీర్తి శ్రీనివాస్,గంగి కృష్ణ,రామచంద్ర మూర్తి, ఆంజనేయులు,రోజా రాణి,నరేష్,నరసింహ, శ్రీనివాస్ పాల్గొన్నారు.



## తెలంగాణ మైన్స్ అండ్ ఇసుక లారీ అసోసియేషన్ కార్యాలయంలో 79వ స్వతంత్ర వేడుకలు

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి

తెలంగాణ మైన్స్ అండ్ ఇసుక లారీ అసోసియేషన్ స్టేట్ కార్యాలయం లో 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాని ఆవిష్కరించిన యూనియన్ నాయకులు, తెలంగాణ మైన్స్ అండ్ ఇసుక లారీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సుర్వి దామోదర్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పందుల యాదగిరి గౌడ్ మాట్లాడుతూ భారతమాత స్వేచ్ఛ వాయువుల కోసం అలుపెరగని పోరాటం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలి అన్నారు, వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పునరంకితం ఆకాంక్షిస్తూ యూనియన్ సభ్యులకు పెద్దలకు 79 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ పవన్ కళ్యాణ్ రెడ్డి, కార్యదర్శి జక్కుల వెంకన్న, మధు, అంజయ్య గౌడ్, మైపాల్ రెడ్డి, రాజు మరియు లారీ ఓనర్స్ తదితరులు పాల్గొన్నారు

# స్ఫూర్తి డిగ్రీ మహిళా కళాశాలలో ఘనంగా 79వ స్వాతంత్ర వేడుకలు

### జాతీయ జెండా ఆవిష్కరించిన కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్

రామంతపూర్ వార్త మిర్రర్ ప్రతినిధి రామంతపూర్ స్ఫూర్తి డిగ్రీ మహిళా కళాశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు, వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ మాట్లాడుతూ ముందుగా కళాశాల అధ్యాపకులకు, విద్యార్థినిలకు 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు, మన దేశానికి స్వాతంత్రం లభించి నేటికీ 79 సంవత్సరాలు గడిచింది. మరొక వసంతంలోకి అడుగుపెట్టినట్లయితే 8 దశాబ్దాలు అవుతుంది. 8 దశాబ్దాల కాలంలో మన దేశం ప్రపంచ చిత్రపటంలో సమున్నత స్థానానికి చేరుకుంది అన్నారు,నేడు అగ్రరాజ్యాలతో పోటీపడుతూ మన దేశం ఒక ఆర్థిక శక్తిగా ఎదిగింది అని చెప్పుకునేందుకు మనమంతా గర్వపడాలి అన్నారు,నేడు భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా పరిఢవిల్లుతోంది. అంతేకాదు ప్రపంచంలోనే నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా కూడా భారతదేశం అవతరించింది. అయితే ఈ కీర్తి శిఖరాలను చేరుకోవడానికి మన దేశం స్వాతంత్రం పొందడానికి ఎంతో మంది త్యాగధనులు తమ జీవితాలను సైతం త్యాగం చేశారని వారిని కొనియాడారు, సామ్రాజ్యవాద వలసవాద



బ్రిటిష్ పాలన నుంచి మన దేశం 1947 ఆగస్టు 15వ తేదీన స్వతంత్రం పొందింది అన్నారు కార్యక్రమంలో స్ఫూర్తి మహిళ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు

# మల్లేష్ యాదవ్- మానస వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన

### భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి- బిఆర్ఎస్ శ్రేణులు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి సంగేం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో భువనగిరి మండలం తుక్కాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త రాసాల మల్లేష్ యాదవ్ – మానస గార్ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, మాజీ జడ్పీటీసీ సుబ్బూరు బీరుమల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, మాజీ సర్పంచ్ లు పుట్ట వీరేష్ యాదవ్, నోముల మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ లు రాసాల మల్లేష్ యాదవ్, నల్లమాస సత్యనారాయణ గౌడ్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్, రచ్చ శ్రీనివాస్ రెడ్డి ,రత్నపురం పురుషోత్తం, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు రాసాల శేఖర్ యాదవ్, బాత్క అశోక్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ ముంత సతీష్ యాదవ్, రాచకొండ పాండు, ముంత లింగస్వామి యాదవ్, చిలుకల లింగస్వామి యాదవ్, తదితరులు వివాహ మహోత్సవంలో పాల్గొన్నారు



# నాయి బ్రాహ్మణ సంఘం పదవి బాధ్యతలు చేపట్టిన నాయకులు

### సమిష్టి కృషితో సంఘంతో పాటు శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాం -రాపర్తి రవీందర్ నాయి

వనస్థలిపురం వార్త మిర్రర్ ప్రతినిధి : నాయి బ్రాహ్మణ సంఘం మాజీ ప్రెసిడెంట్ గడల రాజు నాయి ఆధ్వర్యంలో వనస్థలిపురం, హయత్ నగర్, హస్తినాపురం, బి.యన్.రెడ్డి మనసురాబాద్, 5 డివిజన్ లు గా ఏర్పాటు చేసి నాయకులకు పదవి బాధ్యతలను అప్పగించారు, నాయి బ్రాహ్మణ సంఘం వనస్థలిపురం అధ్యక్షుడిగా రాపర్తి రవీందర్ నాయి, జనరల్ సెక్రెటరీగా గడ్డం సత్యనారాయణ, క్యాషియర్ గా నరసింహనాయి, వనస్థలిపురం గౌరవ అధ్యక్షుడిగా ఎస్ బిక్షపతి నాయి, సహాయ కార్యదర్శిగా కె నర్సింగ్ నాయి, సహాయ క్యాషియర్ గా మునుగోటి ధన్వంతరి ఎన్నుకోబడ్డారు, బి.యన్.రెడ్డి గౌరవ అధ్యక్షులుగా ఏ అశోక్ నాయి , సహాయ కార్యదర్శిగా ఏ భాస్కర్ నాయి సహాయ క్యాషియర్ గా ఎన్ నవీన్ నాయి ఎన్నుకోబడ్డారు, హయత్ నగర్ గౌరవ అధ్యక్షులుగా వి శ్రీరాములు నాయి, సహాయ కార్యదర్శిగా కామోజీ శ్రీనివాస్ నాయి, సహాయ క్యాషియర్ ఎన్ మధు నాయి ఎన్నుకోబడ్డారు మనసురాబాద్ గౌరవ అధ్యక్షులుగా ఏ రమేష్ నాయి, సహాయ కార్యదర్శిగా కె రవి నాయి, సహా య క్యాషియర్ గా పి రామకృష్ణ నాయి, ఎన్నుకోబడ్డారు హస్తినాపురం గౌరవాధ్యక్షులుగా ఏ ఈశ్వర్ నాయి, సహాయ కార్యదర్శిగా వి నరసింహనాయి, సహాయ క్యాషియర్ గా కే



శ్రీనివాస్ నాయి ఎన్నుకోబడ్డారు వీరు నిర్దేశించి మాట్లాడుతూ కొత్తగా బాధ్యతలు చేపట్టిన ప్రతి ఒక్కరు నాయి బ్రాహ్మణ సంఘం బలోపేతానికి కృషి చేయాలని, శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయం అభివృద్ధికి సమిష్టి గా కృషి చేయాలని తెలిపారు పదవి బాధ్యతలు చేపట్టిన ప్రతి ఒక్కరిని ఘనంగా సన్మానించారు

# నాగోల్ చౌరస్తా గాంధీ విగ్రహం వద్ద 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

### గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి జాతీయ జెండా ఎగరవేసినుబద్దం రఘుపతి గౌడ్



నాగోల్ వార్త మిర్రర్ ప్రతినిధి నాగోల్ చౌరస్తా గాంధీ విగ్రహం వద్ద 79వ స్వాతంత్ర వేడుకలను బద్దం రఘుపతి గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, జాతీయ జెండా ఎగురవేసి నాగోల్ ప్రజలకు 79 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా నాగోల్ గ్రామ అధ్యక్షు, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్ మాట్లాడుతూ సామ్రాజ్యవాద వలసవాద బ్రిటిష్ పాలన నుంచి మన దేశం 1947 ఆగస్టు 15వ తేదీన స్వతంత్రం పొందింది. పూజ్య బాపూజీ నేతృత్వంలో ప్రపంచ చరిత్రలోనే తొలిసారిగా సత్యం, అహింస మార్గాలతో బ్రిటన్ సామ్రాజ్యాన్ని పెకిలించిన చరిత్ర భారత స్వాతంత్ర ఉద్యమ చరిత్రకు ఉంది అన్నారు,మన దేశం స్వతంత్రం ఏర్పడిన వెంటనే లౌకిక



ప్రజాస్వామ్య దేశంగా, సర్వసత్తాక గణతంత్ర రాజ్యాంగ, ఆవిర్భవించడానికి రాజ్యాంగాన్ని సైతం నిర్మించుకొని ప్రపంచంలోనే ఒక గొప్ప ప్రజాస్వామ్య సంస్కృతిని ప్రపంచానికి పరిచయం చేసింది.భారతదేశంలో స్వాతంత్రం లభించింది అని నిర్వచించేందుకు మన రాజ్యాంగం అనేక అధికారాలను పౌరులకు కల్పించింది అని అన్నారు

# కార్గిల్ యుద్ధంలో వీరమరణం పొందిన వాయుసేన సర్జంట్ రవి ప్రసాద్ సతీమణిని ఘనంగా సత్కరించిన వాయుసేన అధికారులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 15 ... 1999 కార్గిల్ యుద్ధంలో వీరమరణం పొందిన కార్గిల్ సైనికులకి మేమున్నామంటూ కార్గిల్ నుండి 540 మంది వీరమరణం పొందిన వారిలో మల్లాపూరు కు చెందిన సర్జంట్ పీవీఎన్ రవిప్రసాద్(వాయు సేన) సతీమణి కుటుంబాన్ని ఉత్తరప్రదేశ్ నుంచి వచ్చిన ఆర్మీ అధికారులు ఆమెను ఘనంగా సత్కరించారు. కార్గిల్‌లోని 8 మౌంటెన్ హెడ్‌క్వార్టర్స్‌కి చెందిన ప్రతినిధులు వచ్చి, రవిప్రసాద్ కుటుంబానికి ప్రశంసా పత్రం, మెమెంటో అందజేశారు. అనంతరం రవిప్రసాద్ చిత్రపటానికి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సుబేదార్ మారుతి, హావల్దార్ రమేష్ రెడ్డి, జి.మారుతి మాట్లాడుతూ ఫరెవర్ ఇన్ ఆపరేషన్స్" అనే మారుపేరుతో పిలువబడే 8 మౌంటైన్ డివిజన్, యుద్ధం మరియు శాంతి సమయంలో ప్రతి సవాలుతో కూడిన పనిని విజయవంతంగా నిర్వర్తించడం ద్వారా దేశాన్ని గర్వించేలా చేసిందన్నారు. కార్గిల్ యుద్ధంలో అమరవీరులైన అధికారులు, సర్దార్ సాహిబన్, సైనికుల త్యాగం, ధైర్యానికి నివాళులు అర్పించడంలో 8 మౌంటైన్ డివిజన్ ఎల్లప్పుడూ గర్వంగా భావిస్తుందన్నారు. ఈ క్రమంలో, గత సంవత్సరం రజతోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సంప్రదాయాన్ని ముందుకు తీసుకెళ్లడానికి, 2025 సంవత్సరంలో కార్గిల్ యుద్ధంలో విజయం సాధించిన సందర్భంగా, వ్యక్తి జ్ఞాపకార్థం, గౌరవార్థం 8 మౌంటైన్ డివిజన్ నుంచి అమరవీరుల ఇంటికి బహుమతిని పంపించడం జరిగిందన్నారు. ఇది వారి ధైర్యం, త్యాగానికి చిహ్నం. అలాగే జ్ఞాపకాలను మీతో సజీవంగా



ఉంచాలని మేము కోరుకుంతున్నామని తెలిపారు.దేశం కోసం తమ కుటుంబ%శీ% త్యాగం చేసిన మీకు, మీ కుటుంబానికి మేము ఎప్పటికీ రుణపడి ఉంటామన్నారు. మీ ప్రియమైన వ్యక్తి జ్ఞాపకార్థం మేము ఎల్లప్పుడూ మీతో నిలుస్తాము. వారి శౌర్యం, ధైర్యం మరియు త్యాగాల వారసత్వాన్ని రాబోయే తరాలకు ముందుకు తీసుకెళ్లడం కూడా మేము కొనసాగిస్తామని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు జగదీష్ తదితరులు.

# ఎల్ హెచ్ పి ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు పరమేష్ నాయక్ కు ఘన సన్మానం

### జాతి హక్కుల కోసం గిరిజనుల అభివృద్ధి కోసం కృషి చేస్తాంమాలోత్ పరమేష్ నాయక్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలోని యావపూర్ తండా గ్రామానికి చెందిన మాలోత్ పరమేష్ నాయక్ లంబాడి హక్కుల పోరాట సమితి యువజన విభాగం బొమ్మలరామారం మండల అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా వారిని గ్రామ యువకులు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా పరమేష్ నాయక్ మాట్లాడుతూ నాకిచ్చిన ఇట్టి అవకాశాన్ని జాతి హక్కుల కోసం గిరిజనుల అభివృద్ధి కోసం పాటుపడతానని నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు



# కోరుట్ల పట్టణంలోని త్రిశక్తి మాత ఆలయంలో దుర్గా మాత అమ్మవారికి అభిషేకం.





కోరుట్ల,వార్త మిర్రర్ ప్రతినిధి, ఆగష్టు 15.జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని ఝూన్సీ రోడ్ లో గల గణేశ నవదుర్గా మండలి ఆధ్వర్యంలో శ్రీ త్రిశక్తి మాత ఆలయంలో శ్రావణమాసం నాలుగవ శుక్రవారం సందర్భంగా అమ్మవారికి విశేష ద్రవ్యాలతో అభిషేకం మరియు చండీ హోమం, అనంతరం శివపార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని, అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించి,కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణేశ నవదుర్గా మండలి అధ్యక్షులు కటుకం గణేష్ మాట్లాడుతూ శ్రావణమాసం మహిళలకు అతి పవిత్రమైన మాసంగా పిలవబడుతుందని, అందులో భాగంగానే శ్రావణమాసం నాలుగవ శుక్రవారం సందర్భంగా ఆలయంలో లలిత సహస్రనామ పారాయణం నిర్వహించి, అనంతరం శివపార్వతుల కళ్యాణం చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు.ప్రతి శ్రావణమాసంలో మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో అమ్మవారికి నోములను నోచుకోవడం ఆనవాయితీగా వస్తుందని ఆయన అన్నారు.దేవతలకు అత్యంత ప్రీతికరమైన మాసం. లక్ష్మీదేవి ఎంతో ఇష్టమైన ఈ మాసంలో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం దీపారాధన చేయడం వల్ల దీర్ఘ సుమంగళి ప్రాప్తంతో పాటు అష్ట ఐశ్వర్యాలు కలుగుతాయని పెద్దల ఉవాచ:- తిథిలతో కూడా సంబంధం లేకుండా అష్టమి, నవమి, అమావాస్య రోజుల్లో కూడా పూజలు, పండుగలు చేసే మాసం ఈ శ్రావణమాసం మాత్రమే. అందుకే దీన్ని అత్యంత శుభప్రదమైన మాసంగా భావిస్తారు.ఈ శ్రావణమాసంలో శివకేశవులను నిష్టతో అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తారని ఆయన అన్నారు.శ్రావణ సోమవారం, శ్రావణ మంగళవారం, శ్రావణ శుక్రవారం, శ్రావణ శనివారం ఇలా ఈ మాసంలో ప్రతిరోజు విశిష్టతతో కూడుకున్నదే.ఈ మాసంలో చేసే పూజలు విశేషమైన ఫలితాలు ఇస్తాయని భక్తుల నమ్మకం.ఈ శ్రావణమాసంలోనే వ్రతాలు, నోములు, ఉపవాసాలు పూజలు ఆచరిస్తారు.అందుకే ఈ మాసాన్ని ఆధ్యాత్మిక మాసం అని కూడా అంటారని కటుకం గణేష్ వివరించారు.అంతేకాకుండా శ్రావణమాసం మహిళలకు ఎంతో ప్రీతికరమైన పవిత్రమైన మాసం.ఎందుకంటే మహిళలు చేసే వ్రతాలు ఈ నెలలో ఎక్కువగా ఉంటాయి. అందుకే ఈ నెలను వ్రతాల మాసం అని, సౌభాగ్యాన్ని అందించే మాసమని పెద్దలు చెబుతారని కటుకం గణేష్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గా మండలి అధ్యక్షులు కటుకం గణేష్, ఉపాధ్యక్షులు ఎలిగేటి సుమన్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్, సహాయ కార్యదర్శి మామిడిపల్లి రమేష్, కోశాధికారి అడువాల ప్రభాకర్, గజ్జల శంకర్, గాజుల రమేష్, చింతకింది సత్యనారాయణ, ముల్క గంగాధర్ కార్తీక్, అర్చకులు శివ, అధిక సంఖ్యలో మహిళా భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో జనసేన ఆధ్వర్యంలో ఘనంగా 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు.





కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, ఆగష్టు 15.జనసేన పార్టీ అధినేత శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్, మరియు తెలంగాణ ఇన్చార్జ్ నేమూరి శంకర్ గౌడ్ ప్రచార కార్యదర్శి ఆర్కే సాగర్ నాయుడు గారి ఆదేశం మేరకు.79 వ స్వతంత్ర దినోత్సవ వేడుక లు జనసేన పార్టీ కోరుట్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది వోడ్నాల రామారావు జనసేన ఉమ్మడి కరీంనగర్ జిల్లా సీనియర్ నాయకులు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ మాట్లాడారు ఈ స్వతంత్ర దినోత్సవం మనం ఈరోజు ఇంత ఘనంగా జరుపుకోవాలని ఆరోజు బ్రిటిష్ వాళ్లపై ఎంతో మంది మన దేశం గురించి అమరవీరులు ప్రాణత్యాగాలు చేశారు వాళ్ళందరి త్యాగం వల్లనే ఈరోజు మన స్వతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నాం వాళ్లందరూ త్యాగఫలం ఈ ఒక్క రోజే కాకుండా వాళ్ళ ధైర్యసాహసాలను ప్రతిరోజు మనం గుర్తుతెచ్చుకుంటూ మన వచ్చే తరానికి వాళ్లందరినీ ఆదర్శంగా తీసుకోమని చెప్పాలి అదే కాకుండా చరిత్ర చెబుతూ ముందుకు వెళ్లాలి ఈ కార్యక్రమంలో చిన్నారులతో కలిసి మువ్వన్నెల జెండా ఎగరవేయడం జరిగింది ఆ తదుపరి చిన్నారులకు బహుమతులు మరియు మిఠాయిలు పంచి పెడుతూ ఈ కార్యక్రమం లో మన భారత దేశంలో బి ఎస్ ఎఫ్ జవాన్ అయినా ఓరుగంటి అశోక్ వెంకటాపూర్ గారికి ఘనంగా సన్మానించుకోవడం జరిగింది.మరియు తెలంగాణలో జనసేన పార్టీ బలపడుతూ ప్రజల సమస్యలపై పోరాటంకై సిద్ధపడుతూ పార్టీని తెలంగాణలోని ప్రతి గ్రామము మండలము మున్సిపాలిటీలు మరియు గ్రేటర్ హైదరాబాద్ లోనూ తెలంగాణ వ్యాప్తంగా జనసేన జన సైనికులు మరియు వీర మహిళలు పార్టీని ముందుకు తీసుకెళ్లడానికి సిద్ధంగా ఉన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు వీర మహిళ వోడ్నాల సౌజన్య రామారావు మాసం విజయ్ కట్ట రంజిత్,సురేష్ ,సంపత్ రాకేష్ మహేష్, అనిల్, కరుణాకర్, అభినవ్, సురేష్,సంజీవ్ మరియు జన సైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.



## మాదాపూర్ శిల్పారామంలో ఘనంగా 79వ స్వతంత్ర వేడుకలు

మాదాపూర్ వార్త మిర్రర్ : మాదాపూర్ లో ని శిల్పారామం లో 79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా జి. కిషన్ రావు స్పెషల్ ఆఫీసర్ శిల్పారామం వారు జండా వందనం చేసారు.సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా బెంగళూరు నుండి విచ్చేసిన భరతనాట్య గురువర్యులు శ్రీ మిథున్ శ్యామ్ శిష్య బృందం భక్తి స్మిత, ధర్షితాశ్రీ , హర్షిత రెడ్డి, జ్యోత్స్నా, ప్రగతి, సహస్ర సౌమ్య, సాక్షి అశోక్ లు పుష్పాంజలి, గణేశా స్తుతి, ఆనంద నర్తన, వర్ణం, అమ్మ ఆనంద దయాని, తిల్లాన అంశాలను ప్రదర్శించారు. గోపిక, శివగంగ, మనీష, మేఘ విజయం, శ్రీలక్ష్మి బృందం మోహినియాట్టం లో చొల్లికెట్టు, పదం, తిల్లాన , దేశభక్తి గీతం పై ప్రదర్శించి మెప్పించారు.



## మియాపూర్‌లో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యం వహించిన యలమంచి ఉదయ్ కిరణ్...

మియాపూర్ వార్త మిర్రర్ :మియాపూర్ ప్రాంగణం దేశభక్తి ఉత్సాహంతో మార్మోగింది. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని, మియాపూర్ జనరల్ సెక్రటరీ శ్రీ యలమంచి ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలు దేశ గౌరవం, సాంస్కృతిక ఐక్యత, సామాజిక సమగ్రతకు ప్రతీకగా నిలిచాయి.ప్రధాన కార్యక్రమంలో టీ.పి.సి.సి. జనరల్ సెక్రటరీ మరియు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ జగదీశ్వర్ గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, ప్రజలను ఐక్యత, నిజాయితీ, దేశసేవా విలువలను అలవరచుకోవాలని పిలుపు నిచ్చారు. ఆయన ప్రేరణాత్మక ప్రసంగం హాజరైన ప్రతి ఒక్కరి హృదయాలను దేశభక్తి జ్వాలతో నింపింది.వేడుకలకు వృద్ధులు, మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు, సీనియర్ నాయకులు, విద్యార్థులు, యువ నాయకులు, జిహెచ్ఎంసి కార్మికులు సహా ప్రజలు విశేషంగా హాజరయ్యారు. భారత స్వాతంత్ర్య స్ఫూర్తిని అందరూ కలసి స్మరించుకోవడం ఈ వేడుకల ప్రత్యేకతగా నిలిచింది.ఈ వేడుకలు కేవలం స్వాతంత్ర్యాన్ని స్మరించుకోవడమే కాకుండా, దేశభక్తి, ఐక్యత, అభివృద్ధి పట్ల సమాజం యొక్క అంకితభావాన్ని మరింతగా బలపరిచాయి.



## చత్రపతి శివాజీ క్రాంతి సంఘ్, కాసం యువసేన ఆధ్వర్యంలో ఘనంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ఎల్బీనగర్, 15 ఆగస్టు: చత్రపతి శివాజీ క్రాంతి క్రాంతి సంఘ్, కాసం యువసేన ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. వనస్థలిపురం డివిజన్ పరిధిలోని సరిగమ చౌరస్తాలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు బిజెపి సీనియర్ నాయకులు వీరస్వామి గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చత్రపతి శివాజీ క్రాంతి సంఘ్, మరియు కాసం యువసేన ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. స్వాతంత్రం కోసం పోరాటం చేసిన మహనీయుల చరిత్ర ఎప్పటికీ మరువ లేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రవి శంకర్, చంద్ర యాదవ్, కౌశిక్, దిలీప్, భార్గవ్, ప్రదీప్ పాల్గొన్నారు.



## బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు సుధాకర్ యాదవ ఆధ్వర్యంలో ఆంధ్ర కేసరి నగర్ లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

ఎల్బీనగర్,15 ఆగస్టు :బి.యన్.రెడ్డి.నగర్ డివిజన్ పరిధిలోని ఆంధ్రకేసరి నగర్ లో 79 స్వాతంత్ర దినోత్సవ వేడుకలను డివిజన్ బి.ఆర్.ఎస్. పార్టీ సీనియర్ నాయకుడు జి.సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ యాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం యువత తో కలసి కాలనీలో మొక్కలు నాటి, స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో శశిధర్ రెడ్డి, రఘుయాదవ్, జతన్ యాదవ్, నితిన్ యాదవ్, అరుణ్, మణిదీప్, నిఖిల్ రెడ్డి, సాయిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు వృధా కానివ్వం - రవికుమార్ యాదవ్




మియాపూర్ వార్త మిర్రర్ :?మన స్వాతంత్ర్య పోరాటం కేవలం ఒక పోరాటం కాదు. అది లక్షలాది మంది జీవితాల త్యాగాల నుంచి పుట్టిన అద్భుతమైన చరిత్ర. 79 వా స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరులు త్యాగాల పునాదుల మీదనే మనం ఈ స్వతంత్ర భారతావనిని నిర్మించుకోవాలని రవికుమార్ యాదవ్ తెలిపారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కొండాపూర్, మాదాపూర్, వివేకానంద నగర్, కూకట్ పల్లి, ఆల్విన్ కాలనీ హైదర్ నగర్ ,మియాపూర్, మక్తా హఫీజ్ పేట్,,గచ్చిబౌలి డివిజన్ లలో స్వాతంత్రపు వేడుకలు పాల్గొని నియోజకవర్గ ప్రజలకు , తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు నాగుల్ గౌడ్, రాఘువేందర్ రావు, ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, గుండె గణేష్ ముదిరాజ్, మాణిక్ రావు, జే.శ్రీను, రాము,డివిజన్ అధ్యక్షులు, మహిళా మోర్చా, ఓ బి సి మోర్చా, యువ మోర్చా, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విలువలతో కూడిన బోధనలు జరగాలి.. శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్




శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి డివిజన్ లోగల సురభి కాలనీలో స్థానిక నిరుపేద కుటుంబాలకి చెందిన విద్యార్థులు చదువుకు దూరం కావద్దనే సంకల్పంతో తన సొంత ఖర్చులతో నిర్మించినటువంటి ఎంపీపీఎస్ పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రీ ప్రైమరీ , ఎల్కేజీ, యూకేజీ క్లాస్సెస్ ను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఎంఈఓ వెంకటయ్య తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు.రోటరీ క్లబ్ వారి ఆధ్వర్యంలో చెట్ల మొక్కలను పాఠశాల ఆవరణలో కార్పొరేటర్ నాటారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రీ ప్రైమరీ , ఎల్కేజీ , యూకేజీ క్లాస్సెస్ ప్రారంభం అనేది ఒక ఉత్తేజకరమైన, చారిత్రాత్మకమైన సందర్భమని, పాఠశాల యొక్క లక్ష్యాలు, విలువలు మరియు భవిష్యత్తు ప్రణాళికలను రూపొందించుకుని విద్యార్థులకు మెరుగైన బోధనలు చేయాలన్నారు.కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఎంపీపీఎస్ పాఠశాలను అభివృద్ధి పరచాలని, ఉత్తమ ఫలితాలను సాధించాలన్నారుపాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపిపిఎస్ హెచ్ఎం పాండు రంగరెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మెన్ శ్రీకళ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అశ్రఫ్, మౌనిక, వనిత, విజయ, మాధవి, పూజిత, మహేశ్వరి, మల్లికాంబ, రోటరీ క్లబ్ వినోద్, దిగ్విజయ్, స్థానిక మహిళలు చంద్రకళ, సుజాత, భాగ్యలక్ష్మి, కమల, కళ్యాణి, రాములమ్మ, పుష్ప తదితరులు పాల్గొన్నారు.



## మోత్కూరు పాల కేంద్రంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు.

మోత్కూరు వార్త మిర్రర్ ప్రతినిధి : 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మోత్కూరు మరియు పాటిమట్ల పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం వద్ద జాతీయ జెండాను మదర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనరసింహారెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర సమరయోధుల త్యాగంతో సాధించుకున్న ఈ స్వాతంత్ర దినోత్సవం రోజు వారందరినీ స్మరించుకొని వారి ఆశయాలను సాధించాలి అని,వారికి నివాళులు అర్పిస్తున్నాము అని అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాల ఉత్పత్తిదారులకు మరియు మదర్ డైరీ ఉద్యోగులకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు పాల కేంద్రం మేనేజర్ ఉమామహేశ్వర్ సూపర్వైజర్లు శ్రీనివాస్, చంద్రయ్య మరియు పార్టీమట్ల పాలకేంద్రం డైరెక్టర్లు బండ విజయ రెడ్డి, బండా వెంకటరెడ్డి, బండా నర్సిరెడ్డి, మోతే రాధాకిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు...

నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి...79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్థానిక బిజెపి కార్యాలయం ముందు మున్సిపల్ పార్టీ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాల ఫలితమే నేడు స్వతంత్ర భారతమని అమరవీరులను స్మరించుకున్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జీ అన్ని రంగాలలో భారత్ అగ్రగామిగా వెలుగొందడానికి కృషి చేస్తున్నారని, దేశం కోసం ప్రాణాలర్పించిన ఎందరో మహానుభావుల స్ఫూర్తితో ప్రతి ఒక్కరు దేశసేవలో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కోమటి వీరేశం, జిల్లా కౌన్సిల్ సభ్యులు భూతరాజు శ్రీహరి, జిల్లా పార్టీ నాయకులు సముద్రాల వెంకటేశం, అన్నెపర్తి యాదగిరి, రావిరాల శ్రీను, సామ వెంకట్ రెడ్డి, తిరందాసు శ్రీను, పార్టీ ప్రధాన కార్యదర్శులు భూతరాజు స్వామి, సోమ శంకర్, యువమోర్చ జిల్లా నాయకులు మాదగోని స్వామి, మన్నెం ప్రవీణ్, దోటి శివ, ఉపాధ్యక్షులు కోమటి ఓంకారం, పల్లెగోని చంద్రమౌళి, కోశాధికారి మంచుకొండ సాగర్, బూత్ అధ్యక్షులు బోయపెల్లి కిరణ్, చిట్టిపోలు వెంకటేశం, గన్నవరం నాగరాజు, యువమోర్చ మున్సిపల్ నాయకులు భూతరాజు రామకృష్ణ, తాడిశెట్టి సాయి, గంజి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే ప్రొటెక్షన్ స్పెషల్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 15... 7వ బెటాలియన్ రైల్వే ప్రొటెక్షన్ స్పెషల్ ఫోర్స్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా లోకేష్ బిష్ణోయ్ డివిజనల్ రైల్వే మేనేజర్ హైదరాబాద్ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా రామ్‌జీ లాల్ తోమర్ కమాండింగ్ ఆఫీసర్ 7వ బెటాలియన్ రైల్వే ప్రొటెక్షన్ స్పెషల్ ఫోర్స్ హైదరాబాద్, జైమల్ కుమార్ శ్రీవాస్తవ అడ్జుటెంట్, పి.రామమూర్తి అసిస్టెంట్ కమాండెంట్, వి.వి.శతీషన్ అసిస్టెంట్ కమాండెంట్ హాజరయ్యారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వారు రైల్వే ప్రొటెక్షన్ స్పెషల్ ఫోర్స్ గురించి ఈ దళం యొక్క బందోబస్త్ డ్యూటీ, మేళా డ్యూటీ,నక్సల్ ప్రభావిత ప్రాంతాలను రైల్వే భద్రతతో పాటు నిర్వహించగలదన్నారు. ఏ సందర్భంగా పిల్లలకు క్రీడా పోటీ నిర్వహించారు. దీనిలో మొదటి, రెండవ, మూడవ స్థానాలకు ముఖ్య అతిథి బహుమతులు ప్రదానం చేశారు.



## "ప్రగతిలో దేశభక్తి జాతర" ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 15 : స్వేచ్ఛాసమరయోధుల త్యాగస్మృతులు నిండిన ఆగస్టు 15ను పురస్కరించుకుని జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం లోని ప్రగతి విద్యాసంస్థలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జాతీయ పతాకాన్ని ప్రిన్సిపాల్ బాలె శేఖర్ ఆవిష్కరించగా, విద్యార్థులు జాతీయ గీతం ఆలపించి దేశభక్తి ఉత్సాహాన్ని రెట్టింపు చేశారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపిస్తూ, దేశభక్తి పాటలకు నృత్యాలు చేస్తూ, స్వాతంత్ర్య సమర వీరుల వేషధారణలతో ఆకట్టుకున్నారు. ముఖ్యంగా ప్రత్యేక ఆకర్షణగా భరతమాత విగ్రహాన్ని పాఠశాల యాజమాన్యం సృజనాత్మకంగా తయారు చేయడం అందరి ప్రశంసలు అందుకుంది. వివిధ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ, "మన స్వాతంత్ర్యం అనేకమంది వీరుల త్యాగఫలితం. ఈ త్యాగాల విలువను గుర్తుంచుకుంటూ, విద్యార్థులు క్రమశిక్షణ, కృషి, సేవాభావంతో దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాలె జయశ్రీ, అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, అతిథి చిలువేరి వినాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... ఆగస్టు 15 ... ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ నందనవనం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ప్రధాన ఉపాధ్యాయులు కె ప్రభాకర్ రావు ఆవిష్కరించారు అనంతరం మాట్లా డుతూ నేటితో మన దేశానికి స్వాతంత్రం వచ్చింది 78 సంవత్సరాలు పూర్తి చేసుకుని 79వ స్వాతంత్ర దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా మీ అందరికీ హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టీ రజితమ్మ భాగ్య రేఖ మాధవి సునీత రాణి రఘు వీరన్న నరసింహా రావు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



## రాయికల్ మండలంలో ఘనంగా 79వ స్వాతంత్ర్య వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 15 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో, ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలో 79 వ స్వతంత్ర్య వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండలం లోని కిష్టంపేట కాపు రైతు సేవా సంఘం ఆధ్వర్యంలో మరియు అల్లీపూర్ రైతు మిత్ర ఉత్పత్తిదారుల సంఘం, గ్రామ పంచాయతీ, పాఠశాల ఆధ్వర్యంలో అధ్యక్షులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, ఆశకార్యకర్తలు, ఉపాధ్యాయులు, యువకులు, మహిళల సంఘాల సభ్యులు, కుల సంఘాల సభ్యులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..



## విశిష్ట సేవలకు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్న అధికారులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 15 : జగిత్యాల జిల్లా ఉత్తమ మండల అభివృద్ధి అధికారి గా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న రాయికల్ మండల ఎంపిడిఓ బి.చిరంజీవి, వడ్డేలింగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫార్మసీ ఆఫీసర్‌గా విధులు నిర్వర్తిస్తున్న దీపికా, అత్యుత్తమ సేవలు అందించినందుకు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు.

### ఉత్తమ ఉద్యోగినిగా జూనియర్ అసిస్టెంట్

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఖిలాగడ్డ ఆవరణలో జరిపిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ అసిస్టెంట్ ఎస్. సుష్మ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్, కలెక్టర్ సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ లత పాల్గొన్నారు. ఫార్మసీ ఆఫీసర్ దీపికకు డీఎం అండ్ హెచ్ఓ ప్రమోద్, ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కస్తూరి సతీష్‌తో పాటు వైద్య సిబ్బంది అభినందనలు తెలిపారు.



## జాతీయ జెండాను ఆవిష్కరించిన యేలిమేటి అమరేందర్‌రెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... ఆగస్టు 15 ... బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 79 వ స్వతంత్రం దినోత్సవము పురస్కరించుకొని 19 డివిజన్ లో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కాంటెస్టెడ్ ఎమ్మెల్యే టీపీసీసీ కార్యదర్శి యేలిమేటి అమరేందర్ రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో 19 డివిజన్ ఇందిరమ్మ కమిటీ కోఆర్డినేటర్ .లక్ష్మి శెట్టి మనోహర్.. ఇందిరమ్మ కమిటీ నెంబర్ భాను ప్రసాద్. భీమగిరి రాజు. సత్యనారాయణ. వై వి రెడ్డి. ఉమేష్. చక్రధర్ రావు. సురేందర్. ప్రవీణ్. కృష్ణ మహేందర్ కుమార్. నరేందర్. లక్ష్మీకాంత్. రాఘవేందర్. తదితరులు పాల్గొన్నారు




## తార్నాక లో ఘనంగా టిటియుసి రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి జన్మదిన వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 15.... తెలంగాణ ట్రేడ్ యూనియన్ సెల్ ( టీటీయూసీ) రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి జన్మదినిస్తవాన్ని పురస్కరించుకొని, డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయం వద్ద టిటియుసి రాష్ట్ర నాయకులు, కాంగ్రెస్ నాయకులు కలిసి కేక్ కట్ చేసి శోభన్ రెడ్డికి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.విదేశీ పర్యటనలో ఉన్న శోభన్ రెడ్డి వర్చువల్ వీడియో కాల్ ద్వారా ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రేడ్ యూనియన్ నాయకులు శోభన్ రెడ్డికి నిండునూరేళ్ల ఆయురారోగ్యాలు కలగాలని ఆకా ంక్షిస్తూ, వారి నాయకత్వంలో భాగమై సేవలు అందించడం గర్వకారణమని పేర్కొన్నారు. అ లాగే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం, ముఖ్యంగా ఆరోగ్య సేవలను బలోపేతం చేసేందుకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ, ప్రతి పేద కుటుంబానికి మెరుగైన వైద్య సదుపాయాలు అందించడానికి కృషి చేస్తుందని నాయకులు పేర్కొన్నారు. శోభన్ రెడ్డి ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, మరింత ఉన్నత స్థానాల్లోనూ ప్రజాసేవలో కొనసాగాలని కోరు కున్నారు. శోభన్ రెడ్డి తనకు అందిన ప్రేమ, ఆశీస్సులకు ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లెలగూడ క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన సబితా ఇంద్రారెడ్డి



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... ఆగస్టు 15 ... భారతదేశం 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెల్ గూడ మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహాత్మా గాంధీ, బాబాసాహెబ్ అంబేద్కర్ ల చిత్రపటాలకు పూలమాలలు వేసి జాతీయ జెండాను ఆవిష్కరించి వ ు ే ఎ ా శ ్ వ ం ్ ం నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజకు 79 వ స్వాతంత్ర దినోత్సవం శు భాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి , అర్కల భూపాల్ రెడ్డి దీప్లాల్ చౌహన్ శ్రీను నాయక్ , అనిల్ యాదవ్, లావణ్య బీరప్ప, మేకల రవీందర్ రెడ్డి, బొక్కా రాజేందర్ రెడ్డి, రజాక్, సునీత బాలరాజ్, రామన్, నవీన్, భరత్, దయానంద్, గోపి యాదవ్, భూపేష్ గౌడ్, విజయలక్ష్మి, గీత, వెంకటేష్, గిరి, రాజు, అంజయ్య, మాధవి, అండాలు, స్నేహలత, మాధవి, లతా శేఖర్, స్వప్న, మాదరి రమేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు



## తార్నాక సెయింట్ ఆన్స్ లేబర్ అడ్డ వద్ద ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 15.... తార్నాక సెయింట్ ఆన్స్ వద్ద ఉన్న ఆటో యూనియన్ నాయకులు లేబర్ అడ్డా నాయకులు ఏర్పాటుచేసిన స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన మూడు రంగుల జెండాను జిహెచ్ఎంసి మాజీ మేయర్ బండ కార్తిక చంద్రారెడ్డి ఆవిష్కరించారు. బండ చంద్రారెడ్డి బిజెపి జిల్లా కార్యదర్శి మలికంటి వీరన్న, మల్లికంటి రమాదేవి, బండ శివారెడ్డి, కొన్నే సంపత్, కేదార్, ఆటోయూనియన్ నాయకులు మల్లయ్య, పెయింటర్ రాజు, లక్ష్మణ్, నరేష్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... ఆగస్టు 15 ...భారత 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా బి.ఎన్.రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మి ప్రసన్న రామ్మోహన్ గౌడ్ సాహెబ్ నగర్ ఆర్యబట్ట స్కూల్ వద్ద, యస్ కె డి నగర్ చౌరస్తా వద్ద, యస్ కె డి నగర్ ఆటో స్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలలో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించి ప్రజలందరికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ మేయర్ బండ కార్తిక రెడ్డి



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 15.... 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు శుక్రవారం సికింద్రాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలందరూ ఘనంగా నిర్వహించారు. వాడవాడలా త్రివర్ణ పతాకాలని ఆవిష్కరించి దేశభక్తిని చాటారు. వేడుకల్లో భాగంగా తార్నాక చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రాష్ట్ర నాయకులు బండ చంద్రారెడ్డి, సికింద్రాబాద్ కన్వర్ నాగేశ్వర్ రెడ్డి, పోచయ్య యాదవ్, వేణు యాదవ్, ఆర్ఎస్ఎస్ శ్రీను, గణేష్ ముదిరాజ్, వీరన్న, వెంకట చారి, చరణ్, లడ్డు, కృష్ణ, శ్రీను, బిక్షపతి యాదవ్, సంపత్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు







వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు15 : చౌటుప్పల్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలోని 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణం, మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు,ప్రజలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు.స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో, మండల తహశీల్దార్ కార్యాలయంలో,సింగిల్ విండో కార్యాలయంలో, ప్రభుత్వ హాస్పిటల్, అగ్రికల్చర్ కార్యాలయం లో,జాతీయ పతాకాన్ని ఎగుర వేయగా, ముఖ్య అతిథులుగా వివిధ రాజకీయ పార్టీల నేతలు, మాజీ ప్రజా ప్రతినిధులు,ఆయా కార్యాలయ ఉద్యోగులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా పట్టణ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ వెంకట్రాంరెడ్డి చేతుల మీదుగా జాతీయ పతాకాన్ని ఎగర వేయడం జరిగింది, మున్సిపల్ అధికారులు,సిబ్బంది హాజరయ్యారు.అదేవిధంగా పట్టణంలోని అన్ని రాజకీయ పార్టీలు, వర్తక,వాణిజ్యసంఘాలు, స్వచ్ఛంద, ఇతర సంఘాలు,గౌడ సంఘం, అంబేద్కర్ సంఘం,పట్టణ ప్రజలు వాడవాడలా,మండలంలోని అన్ని గ్రామలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

## 10వ తరగతి ఉత్తీర్ణైనటువంటి విద్యార్థులకు నగదు బహుమతి



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 15 : చౌటుప్పల్ మున్సిపాలిటీ లింగోజిగూడెం మూడవ వార్డు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల 2024-2025 సంవత్సరానికి గాను 10వ తరగతి ఉత్తీర్ణైనటువంటి విద్యార్థులకు 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకరయ్య విద్యార్థులకు మొదటి బహుమతిగా 5000 రూపాయలు ,ద్వితీయ బహుమతిగా 2000 రూపాయలు,మిగతా విద్యార్థులకు ఒక్కొక్కరికి 1000 రూపాయల చొప్పున మొత్తం 14 వేల నగదు అందజేయడం జరిగింది.ఇదేవిధంగా విద్యార్థులు చదువులలో ఉత్తీర్ణులు కావాలని కోరుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్,జనసేన మండల అధ్యక్షులు పర్నే శివారెడ్డి,లింగోజిగూడెం మాజీ సర్పంచ్ రమణ గోని దీపిక,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూరెళ్ళ శ్రీనివాస్, కోమటిరెడ్డి మాధవరెడ్డి,పర్నే అంజిరెడ్డి,బత్తిని దాసు, కడారి ఐలయ్య, ఊదరి రంగయ్య,కొండాపురం దుర్గయ్య, అధ్యాపకులు గ్రామ పెద్దలు విద్యార్థులు పాల్గొనడం జరిగింది

## ట్రినిటీ హైస్కూల్లో 79వ స్వాతంత్ర దినోత్సవా వేడుకలు..





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 15 : చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని ట్రినిటీ హైస్కూల్లో 79వ స్వాతంత్ర దినోత్సవా వేడుకలను ఘనంగా నిర్వహించారు.ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల జాతీయ జెండా ఎగురవేశారు. విద్యార్థులు వివిధ సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. జాతీయ సమైక్యత దేశ భక్తి చాటి చెప్పి వివిధ జాతీయ నాయకుల వేషధారణలో పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ విద్యార్థులు దేశభక్తి కలిగి ఉండాలన్నారు.స్వాతంత్ర పోరాటం గురించి వివిధ జాతీయ నాయకులు చేసిన పోరాటాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ కే వి బి కృష్ణారావు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 15 : చౌటుప్పల్ మండల కేంద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయం ఆవరణలో 79 వ స్వాతంత్రదినోత్సవ%శీ% వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్, మున్సిపాలిటీ కన్వీనర్ బొమిరెడ్డి వెంకటరెడ్డి, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు చిన్న%శీ% బాలరాజు కురుమ,మున్సిపాలిటీ యువత అధ్యక్షులు మునుకుంట్ల నరసింహాగౌడ్,తాడూరి పరమేష్,నాయకులు సుర్కంటి శ్రీధర్ రెడ్డి, మునుకుంట్ల సత్యనారాయణగౌడ్ ,రమణగొని రఘు,బోరేం ప్రకాష్ రెడ్డి,ఎండీ ముర్షద్,చిన్న%శీ% మల్లేష్,వీరమల్ల సతీష్ గౌడ్, పార శ్యామ్, జువ్వి శివ,బత్తుల సింహాచలం,చీమకండ్ల కిష్టయ్య, దొర్నాల నరేష్,బాలకృష్ణ, ఖధీర్,మునీర్,తదితరులు పాల్గొన్నారు







# 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 15 : చౌటుప్పల్ మండల కేంద్రంలోని సివిల్ కోర్టు లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. చౌటుప్పల్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జ్ మహంతి వైష్ణవి చేతుల మీద జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం బార అసోసియేషన్ లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఎందరో త్యాగంలో పోరాట ఫలితంగా భారతదేశానికి వచ్చిన స్వాతంత్రో ఫలాలు అందరికీ అందాలని దేశ సమగ్రతని, సార్వభౌమాధికారాన్ని కాపాడవలసిన బాధ్యత దేశ పౌరుల మీద ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బారసోసియేషన్ అధ్యక్షులు బాల్యం వెంకట చలపతి, ప్రధాన కార్యదర్శి పడమటి మహిపాల్ రెడ్డి కోశాధికారి జల్ల రమేష్,లైబ్రరీ సెక్రెటరీ జక్కర్తి శేఖర్,స్పోర్ట్స్ కల్చర్ సెక్రటరీ దేశగోని శ్రీశైలం,లేడీ రిప్రజెంటేటివ్ నకరికంటి జ్యోతి, కార్యవర్గ సభ్యులు ఎండి ఖయ్యూంపాషా,మాజీ అధ్యక్షులు ఎలమోని శ్రీనివాస్,ఉడుగు శ్రీనివాస్ గౌడ్,వాకిటి నరసింహారెడ్డి,న్యాయవాదులు ముత్యాల సత్తిరెడ్డి,తాడూరి పరమేష్,కానుగు వెంకటయ్య, గంగాదేవి రవీందర్, పాల పరమేష్, చామట్ల జంగయ్య,శ్రీశైలం,శ్రీకాంత్, మేడి సత్యనారాయణ,గోపాల్, కోర్టు సిబ్బంది పోలీసు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 15 ... తార్నాక డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం తార్నాక లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా బాబా అశోక్ మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కిషోర్ యాదవ్, సురేష్ లాల్, నూతన్ క్రాంతి,రవి,గణేష్ యాదవ్,హరి తో పాటు నాయకులు శివ కుమార్, చింతల్ కిట్టు,జాకరీ అన్వర్, శేఖర్ గౌడ్,రామ్ లాల్,సురేష్ యాదవ్,సంతోష్ యాదవ్, విశాల్, అనిరుధ్, యువజన కాంగ్రెస్ నాయకులు నరేష్, సైదులు తో పాటు పలువురు పాల్గొన్నారు.



## ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. భారతి నగర్ 111 డివిజన్ ఎమ్.ఐ.జీ.దగ్గర బిజెపి111 డివిజన్ ప్రెసిడెంట్ రజిని, సీనియర్ నాయకులు కంజర్ల కృష్ణమూర్తి ఇతర బిజెపి నాయకులతో కలిసి జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నందా రెడ్డి, నారాయణ, శరత్ కుమార్, జనార్దన్ రెడ్డి, ఎల్లారెడ్డి, రాములు, లక్ష్మణ్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ చారి, యాదయ్య, శ్రీశైలం యాదవ్, బండి యాదగిరి, కనకరాజు, దామోదర్ చారి, స్వప్న సింగ్, గీత, రాజేశ్వరి, రాజేందర్ చారి, శ్రీనివాస్ చారి, సాయి వెంకట హర్ష మరియు ఇతర బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంజర్ల కృష్ణమూర్తి మాట్లాడుతూ.. భారతదేశాన్ని పరాయిపాలనలో నుండి విముక్తి చేయడానికి ఎందరో స్వాతంత్ర సమరయోధులు తమ జీవితాలను త్యాగం చేశారు. అటువంటి ఎందరో మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు. గౌరవనీయులైన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని కొనియాడారు. బిజెపి పాలనలో గత పది సంవత్సరాలుగా భారత్ ఎంతో శక్తివంతమైన దేశంగా మారిందని, భారత్ త్వరలో మోడీ నాయకత్వంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని, 2047 వికసిత్ భారత్ కోసం కృషి చేయాలని వికసిత్ భారత్ మన అందరి లక్ష్యం అని, మోదీ నాయకత్వంలో భారత దేశ రక్షణలో వెనక్కి తగ్గేది లేదు అని దానికి ఆపరేషన్ సింధూరం ఒక ఉదాహరణ అని తెలిపారు. ఆ మహనీయుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ వారికి మనస్ఫూర్తిగా నివాళులు అర్పించారు.



## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ఘనంగా కుంకుమ పూజలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 15 : జగిత్యాల పట్టణ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో శుక్రవారం తేదీ: 15.08.2025, శ్రావణ మాసం, శుక్ల పక్షం, నాల్గవ శ్రావణ శుక్రవారం సప్తమి పర్వదినం పురస్కరించుకొని, 50 మంది మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుం కుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. అనంతరం మాతలు అమ్మ వారికి ఓడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం, మరొక్క మాతను ఎంపిక చేసి వారికి చీరను ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించి బహుకరించడం జరిగినది. ఈ శ్రావణ మాసంలో వచ్చె ఐదు శుక్రవారంలు, ప్రతి శుక్రవారం ఒక చీర బ హుకరించడం జరుగుతుంది. ఇట్టి చీరలను బహుకరించిన వారు వడ్లగట్ట గోపి - స్వాతి దంపతులు. దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీ వోడ్నాల శ్రీనివాస్, అర్చకులు చిలుకముక్కు నాగరాజు, మహిళా సమితి సభ్యులు స్వాతి, గీత, లత, ప్రసన్న, రజిత, పద్మావతి, తార, తదితరులు పాల్గొన్నారు.

## వాంబేకాలనీలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... ఆగస్టు 15 ... హస్తినాపురం డివిజన్ వాంబేకాలనీలో కమ్మరి నారాయణ చారి, రాము, రాములు ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ కార్పొరేటర్ పద్మ శ్రీనివాస్ నాయక్ హాజరై, జాతీయ జెండాను ఆవిష్కరించారు అనంతరం పాఠశాల విద్యార్థులతో కలిసి జాతీయ గీతం ఆలపించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సంగిపేట్ నరేశ్ కుమార్, రెడ్డి మాల కృష్ణ రాంప్రసాద్ నిర్మలమ్మ ఎల్లమ్మ మణికాంత్ యాదగిరి బాంబే కాలనీ ప్రజలు స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.